కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
సోమవారం 12, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## భూమాత మరో ధరణి కారాదు




- కొత్త ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా లో కొన్ని మార్పులు చేర్పులు అవసరం
- హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ

4

## సీతారామ లిఫ్ట్ పంప్ హౌస్

# ట్రయల్ రన్ సక్సెస్

- హాజరైన ముగ్గురు మంత్రులు
- ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల, పొంగులేటి






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ములకలపల్లి మండలం పూసగూడెంలో నిర్మించిన రెండవ పంప్ హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి మిగతా 2లో..

## వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- హై రిస్క్ జోన్‌గా ప్రకటించినా మారని తీరు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో పర్మినెంట్ వైద్యులను నియమించాలి..
- జిల్లాలో అధికారికంగా 300.. అనధికారికంగా వెయ్యికి పైగా జ్వర పీడితులు
- పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే జ్వరాలకు కారణం
- తక్షణం వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి.. పారిశుద్ధ్యం మెరుగుపరచాలి..
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

3




## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై సస్పెన్షన్ వేటు

- ప్రధానోపాధ్యాయునికి షోకాజ్ నోటీస్ జారీ
- కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి సంఘటనపై బాధ్యులపై చర్యలకు ఉపక్రమించిన భద్రాచలం ఐటిడిపిఓ.

6

## బౌద్ధా రామం.. అభివృద్ధి"తుమ్మల"మంత్రం

నేడు బౌద్ధ స్థూపం వద్దకు ముగ్గురు మంత్రులు





2



## కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

5

# సీతారామ లిఫ్ట్ పంప్ హౌస్ ట్రయల్ రన్ సక్సెస్



(మొదటిపేజీ తరువాయి..)

తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మంత్రి బటన్ నొక్కి పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, సహకారమరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017 న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని తెలిపారు. మొదటి ఐదు సంవత్సరాలు పని పనులు బాగానే నడిచిన తరువాతే ఐదు సంవత్సరాలు నత్త నడకన సాగాయని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు, ఆర్కే రంగాపురం మరియు పూసుకుడం మూడు పంప్ హౌస్ ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకువెళ్ల గలిగాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకి పనులు జరుగుతున్నాయని,దానికి కొంత భూసేకరణ మరియు కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని తెలిపారు. 74వ కిలోమీటర్ వద్ద 38 వేల ఎకరాల కు సాగునీరు దించే అవకాశం ఉందని, దీనికి కూడా భూసేకరణ పూర్తి చేస్తే ఈ సంవత్సరం వచ్చే సీజన్ కల్లా పూర్తి చేస్తే సాగులోకి వస్తుందని తెలిపారు. 74 కిలోమీటర్ల నుంచి 98వ కిలోమీటర్ వరకు రెండవ ప్యాకేజీ లో 34 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని 380 కోట్లు ఖర్చు పెట్టాలని, దీనికిగాను త్వరగా భూసేకరణ



మరియు టెండర్లు పూర్తి చేయడం ద్వారా పైభాగానికి సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. 102 కిలోమీటర్ల వద్ద రాజీవ్ లింకు కెనాల్ ముఖ్యమంత్రి మరియు ఇరిగేషన్ మంత్రి తర్వాత మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అది కేవలం సాగర్ కు నీరు ఇబ్బంది వచ్చినప్పుడు గోదావరి జలాలను వాడుకోవడానికి ఉపయోగపడుతుందని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్ష ఇరవై వేల ఎకరాల పైన మీడియం ప్రాజెక్ట్ లైన వైరా లంకసాగర్ నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వచ్చు అని మంత్రి తెలిపారు.

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు రెండు మరియు మూడు లిఫ్ట్ పంపుల ట్రైలర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక విషయంతో 18 వేలకోట్ల వ్యయంతో మొదలుపెట్టి దానికి తల తోక రెండు తెలియకుండా, అక్కడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తొవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటినీ సరిచేసి దీనిలో మొదటి ప్రాధాన్యత దేనికి ఇస్తే బాగుంటుంది, అనిసుమారు 8000 కోట్ల పైన గత ప్రభుత్వం నిరుపేయోగంగా ఖర్చుపెట్టిన ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నామని తెలిపారు. పినపాక,అశ్వరావుపేట,సత్తుపల్లి, మధిర, వైరా,పాలేరు మరియు ఖమ్మం నియోజకవర్గంలోని ఒక మండలం ఈ ప్రాంతాలన్నింటికీ ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోకేవలం భద్రాచలం మరియు ఇల్లందు నియోజకవర్గాలకు సాగునీరు అందేలా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ మరియు భూసేకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేసి వచ్చే సీజన్ కల్లా సాగునీరు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు.

నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుండి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని కొన్ని లక్షల ఎకరాల లో పారటానికి ఇది ముందు అడుగు గా భావిస్తున్నానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ కట్టుకు తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళు_న్నామని తెలిపారు. మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రతి ఏడాది 6 నుండి 6:30 లక్షల కొత్త ఏర్పాటు చేయడమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పై నుండి 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే మా ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మల్లు బట్టి విక్రమార్క మరియు క్యాబినెట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అని తెలిపారు. దీనిలో భాగంగానే ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రైలర్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగస్టు 15 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రెండు మరియు మూడు పంప్ హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,అదే రోజు వైరాలో నిర్వహించే బహిరంగ సభలో రైతు రుణమాఫీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు రైతు రుణాలు రైతులకు చెక్కులు అందించే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సీతారామ ప్రాజెక్టుకు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నీటి కేటాయింపులు జరగలేదని, అనేక ఆటంకాలు ఉన్నప్పటికీ మా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరిపి గోదావరి జలాల నుండి 67 టీఎంసీల నీరును సీతారామ ప్రాజెక్టుకు కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఇది చివరి దశలో ఉన్నదని 10 నుండి 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వల శ్రీనివాస్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాహుల్ బొజ్జ ఐఏఎస్ నీ టిపారుదుల శాఖ సెక్రెటరీ, ప్రశాంత్ జీవన్ పాటిల్ స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ,ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్,చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, ఎస్సీ కొత్తగూడెం ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ భద్రాచలం వెంకటేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## బౌద్ధా రామం.. అభివృద్ధి"తుమ్మల"మంత్రం

### నేడు బౌద్ధ స్థూపం వద్దకు ముగ్గురు మంత్రులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** బౌద్ధ బిక్షువులు నడయాడిన బౌద్ధా రామం అభివృద్దే నా లక్ష్యమని వ్యవసాయ శాఖ ఉద్యా నవన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బౌద్ధ క్షేత్రం అభివృద్ధికి బాటలు వేస్తామని పేర్కొన్నారు. బౌద్ధ క్షేత్రం అభివృద్ధి శాంతి మంత్రం అన్నారు. దశాబ్దాల నాటి మానవ నాగరికత, వికాస ఛాయలకు బౌద్ధ క్షేత్రం నిలయం అన్నారు. యావద్భారతానికి శాంతి సందేశాన్నిచ్చిన బౌద్ధ ధర్మం విలసిల్లిన పుణ్యధామం ఈ ప్రాంతం అని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో అతిపెద్దదిగా గుర్తింపు పొందిన బౌద్ధక్షేత్రం ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో వెలుగు చూడడం అదృష్టం అన్నారు. 1976, 1984 ప్రాంతంలో పురావస్తు శాఖ ఇక్కడ తవ్వకాలు జరిపిందని, ఒకప్పుడు సువిశాల బౌద్ధారావ ుం ఉండేదన్న సంగతి వెలుగు చూసిందన్నారు. 8 ఎకరాల సువిశా ల విస్తీర్ణంలో బౌద్ధారామం అభివృద్ధి సుందరికర ణకు కృషి చేస్తున్న ట్టు తెలిపారు. రెండు ఎకరాల వైశాల్యంతో సుమారు 170 అడుగుల వ్యాసంతో, 54 అడుగుల ఎత్తుతో ఉన్న బౌద్ధ స్తూపం నేటికీ తథాగతుడి ప్రాభవాన్ని చాటుతుందన్నారు. ఇది దక్షిణ భారతంలోని బౌద్ధ స్తూపాలన్నిటిలోకీ పెద్దదని తెలంగాణ ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చూస్తుందని పేర్కొన్నారు. చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందన్నారు.

**ప్రతిపాదనలు ఇలా...**

**విద్యుత్ దీపాలంకరణ**

8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి బుద్ధస్తూప పరిసర ప్రాంతాలను శుభ్రపరచుట, సుందరీ కరణ, బౌద్ధస్తూప పరిరక్షణ పునరుద్ధరణ పనులను చూస్తే....సైట్ మ్యూజియం ఏర్పాటు, బాలసముద్రం నందు బోటింగ్ ఏర్పాటు చెయ్యడం, సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం... పర్యాటకులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు.

## ఉల్లోజి నరసయ్య మృతికి సంతాపం తెలిపిన ఖమ్మం జిల్లా మాల మహానాడు నేతలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరం ఉల్లోజి నరసయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత రాత్రి తుది శ్వాస విడిచారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రయ్య, గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉల్లోజి నరసయ్య ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపీడీవో బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగంలో ఒక సురుకైన ఉద్యోగిగా అనేక మన్న నలు పొంది ఉద్యోగరీత్యా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు వారు లేని లోటు తీరనిది వారికి మాల మహానాడు తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ఓదార్పునిచ్చి కుటుంబానికి మనోధైర్యం నింపారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్, నగర స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాస్, కొరివి భాస్కర్, కరాటే వేణు, తదితరులు పాల్గొని నరసయ్య మృతికి సంతాపం తెలియజేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## శాంతి నిలయంకు 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ







**వైరా, కెరటం న్యూస్:** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంకు విజయవాడకు చెందిన కీ.శే బొమ్మిన దుర్గామల్లేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొమ్మిన యుగంధర్ 15000 రూపాయలు విలువచేసే 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకురాల్లు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ 2.5 క్వింటాళ్ల బియ్యం అందజేసిన బొమ్మిన యుగంధర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయానికి పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు అన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- హై రిస్క్ జోన్‌గా ప్రకటించినా మారని తీరు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో పర్మినెంట్ వైద్యులను నియమించాలి..
- జిల్లాలో అధికారికంగా 300.. అనధికారికంగా వెయ్యికి పైగా జ్వర పీడితులు
- పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడమే జ్వరాలకు కారణం
- తక్షణం వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలి.. పారిశుద్ధ్యం మెరుగుపరచాలి..
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని,ఫలితంగానే జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ తర్వాత జిల్లాలోనే అత్యధిక డెంగీ కేసులు నమోదవుతున్నా.. హైరిస్క్ జోన్ గా ప్రకటించినా ప్రభుత్వం ఆ స్థాయిలో వైద్య సేవలు అందించడం లేదని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ తో కలిసి ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 12 వేల నమూనాలు సేకరిస్తే 300 మందికి డెంగ్యూ జ్వరముగా నిర్ధారణ అయిందన్నారు. కానీ అనధికారికంగా వెయ్యికి పైగా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఆదివాసీ గ్రామాలు, తండాలు, ఊళ్ళకు ఊళ్ళు జ్వరాల బారిన పడుతున్నాయన్నారు. అనేకమంది ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కూసుమంచి మండలం కేశవాపురం, రఘునాథపాలెం లోని వేపకుంట్ల, తిరుమలాయపాలెం తదితర మండలాల్లో ఊరంతా జ్వర పీడితులే ఉన్నట్లు వివరించారు.

**మందులు, సిబ్బంది కొరత..**

ప్రభుత్వ వైద్యశాలల్లో మందులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు.చాలా హాస్పిటల్స్‌లో కాంట్రాక్టు డాక్టర్స్‌ను నియమించడం తో పీజీ, పై చదువుల నిమిత్తం దీర్ఘకాలిక సెలవులు పెట్టడం, ఉద్యోగాలకు రాజీనామా చేయడం తదితర కారణాలతో వైద్యుల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన డాక్టర్లను నియమించాలని కోరారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్న మధిర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించి రెండు నెలలు అవుతున్నా దానిని ప్రారంభించలేద న్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. ఈ ఆస్పత్రిలో ఆరుగురు డాక్టర్లు ఉండగా... 24 గంటల పాటు పనిచేయాల్సిన ఈ ఆసుపత్రిలో సాయంత్రం కాగానే డాక్టర్లు ఎవరూ ఉండటం లేదని ఆరోపించారు. స్థానిక ఇటుక బట్టీలలో పనిచేసే ఆదివాసీ మహిళ మొన్న ఈ ఆసుపత్రికి వస్తే నర్సే కాన్పు చేసినట్లు చెప్పారు. ఆరుగురు డాక్టర్లు ఉంటే నర్సు వైద్యం చేయాల్సి వచ్చిందంటే.. వైద్య ఆరోగ్య శాఖ నుంచి పర్యవేక్షణ లోపమే కారణమని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాల లేమితో జ్వరానికి ప్రయివేటుగా వైద్యం చేయించుకుంటే రూ. 20వేల నుంచి రూ. లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.

**వెంటాడుతున్న పారిశుధ్య సమస్య**

అనేక గ్రామాలు, ఆసుపత్రుల్లో పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోందన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 500 మంది అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాల్సి ఉందన్నారు. చాలా పంచాయతీలలో వర్కర్ల కు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని చెప్పారు. బ్లీచింగ్ చేయడానికి కూడా నిధులు ఇవ్వడం లేదని తెలిపారు. మొన్నటి బడ్జెట్లో వైద్యానికి నిధులు తగ్గించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకోవడం మినహా ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని ఆరోపించారు.

**హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి..**

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ఊరూరా వైద్య శిబిరాలు నిర్వహించాలని నున్నా నాగేశ్వర రావు కోరారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మందుల కొరత లేకుండా చూడాల న్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తక్షణం వాటిని విడుదల చేయాలని కోరారు.

## తల్లంపాడులో ఉచిత వైద్యశిబిరం ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** తల్లంపాడు కాంగ్రెస్ గ్రామ కమిటీ, బిగ్ టీవీ, శ్రీ రక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ రక్ష హాస్పిటల్ వైద్యబృందం స్థానికులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల కాలం కావడంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే.. వైద్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీప ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి అంబేడ్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద తండా లో టెంపుల్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదచారులు సేద తీరేందుకు బల్లాలను ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామసహాయం నరేష్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

# భూమాత మరో ధరణి కారాదు

- కొత్త ఆర్ఓఆర్ చట్టం ముసాయిదాలో కొన్ని మార్పులు చేర్పులు అవసరం
- హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ, సమస్యల సాధనకు ధరణి పోర్టల్ ప్రవేశ పెట్టగా అది అస్తవ్యస్తంగా తయారైందని, దీని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అర్ఓఅర్ చట్టం ముసాయిదా 2024 (భూమాత)ను తీసుకొచ్చిందని , దీనిపై సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణలోని అన్ని జిల్లాలలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని హై కోర్ట్ అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. శనివారం హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆయన మాట్లాడారు . మొత్తం 16 రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలన చేసి ఈ



ముసాయిదా చట్టాన్ని రూపొందించడం జరిగిందని , దీనిపై తమ ప్రభుత్వం చేపట్టటం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రస్తుత కొత్త ముసాయిదా చట్టంలో సుమారు నాలుగు నుంచి ఐదు మార్పులు చేర్పుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా కాస్తు దారుడు పేరు గల కాలం ను కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా దరఖాస్తుదారులకు ఆన్లైన్ తోపాటు ఆఫ్ లైన్ విధానానికి కూడా అవకాశం కల్పించాలన్నారు. అలాగే అప్పిలు అధికారి గా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి , రిటైర్డ్ న్యాయమూర్తి, సభ్యులుగా రెవిన్యూ ఉద్యోగులను, రాష్ట్రస్థాయిలి ట్రిబ్యునల్ లో రిటైర్డ్ జడ్జికు అధికారిక నిర్మించాలని తెలిపారు. దరఖాస్తుల



పరిష్కారానికి విధించిన మూడు నెలల సమయంతో పాటు నాలుగు వాయిదాలు పెట్టడంతో పాటు ఆ పరిష్కారానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయవాది షేక్. నజిమా అద్యక్షతన జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు శీలం పాపారావు, కేవీ. కృష్ణారావు,న్యాయ వాదులు లివంజాకు లక్ష్మీనారాయణ, లతీఫ్, పాటిబండ్ల సంజయ్, కె.మన్మధ రావు, ఉదయ భాస్కర్, ఎన్.వేంకటేశ్వర్లు, వీరన్న నాయక్, వివిధ సంఘాల నాయకులు బాణోతు బద్రు నాయక్, షేక్ అబ్దుల్ రెహమాన్, పుల్లూరి నాగయ్య, భుఖ్య ఉపేంద్ర బాయి, గరిడేపల్లి సత్యనారాయణ , దేవుళ్ళ నాగేశ్వరావు, రవీంద్ర నాయక్ , బో డా వీరన్న, స్పందన, జ్యోతి, పార్వతి, శ్రీను , భుక్యా కృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

# 15న వైరా సభలో సీఎం ఐటిడిఏను ప్రకటించాలి

- విద్యా వైద్యం అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలి
- ఖమ్మం బంజారా భవన్ నిర్మాణానికి ఐదు కోట్లు నిధులు ప్రకటించాలి....
- కారేపల్లిలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి...
- తెలంగాణ గిరిజన సంఘం త్రీ టౌన్ మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, విద్యా ఉపాధి వైద్యం సమగ్రంగా అభివృద్ధికై ఐటీడీఏ ఏర్పాటు కొరకు ఆగస్టు 15న వైరా లో జరిగే రైతు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, విజ్ఞప్తి చేశారు. ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం త్రీ టౌన్ నాల్గవ మహాసభ బాస్ బొమ్మ సెంటర్ వద్ద గోడంలో డుంగ్రోత్ శంకర్ నాయక్, భూక్యా భద్రమ్మ అధ్యక్షతన




ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో గిరిజనుల సంక్షేమం కొరకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో బంజారాలకు కేటాయించిన స్థలంలో బంజారా భవన్ నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలు విడుదల చేయాలని, పోడు భూములు సాగు చేస్తున్న గిరిజన పేదలందరికీ హక్కు పత్రాలు కల్పించి, గ్రామపంచాయతీలో గూర్చిన తండాలను రెవెన్యూ గ్రామాలు గుర్తించే విధంగా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టాలని తెలిపారు, కారేపల్లి ఏజెన్సీ గిరిజన మండలం కు 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నగరంలో నివాసం ఉంటున్న పేద గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేసి కట్టించాలని కోరారు, జహిరపుర తండా డాడీ లంబాడీల స్మశాన వాటిక రక్షణ కల్పించి చుట్టు ప్రహరీ నిర్మించాలని ప్రభుత్వానికి కోరారు, అనంతరం గిరిజన సంఘం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా డుంగ్రోత్ శంకర్ నాయక్, సురేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు దేవత్ లాల్ సింగ్ నాయక్, రూడావత్ వస్రాం నాయక్, దోన్ వాన్ శ్రీనివాస్, బట్టు విజయ్, కేలోత్ శివ చౌహాన్, ధరావత్ పద్మ, ఆంగోతు లచ్చు, మాలోత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

# మాదినేని భారతమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తమ్మినేని



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాతృమూర్తి మాదినేని భారతమ్మ (80 సం.లు) సంస్మరణ సభ కార్యక్రమంలో ఆదివారం ఖమ్మం నగరంలోని ఎన్.ఎస్.పి. క్వార్టర్స్‌లో గల మంచికంటి హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ భారతమ్మ వామపక్ష కుటుంబాల నుండి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటి సభ్యుడుగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ ఆశయాల సాధన కొరకు వారి కుటుంబ సభ్యులను నడిపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనినవాస రావు, మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, ఎం.ఎ.జబ్బార్, ఆర్. ప్రకాష్, నవీన్‌రెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ, మడుపల్లి గోపాల్‌రావు, సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, తల్లాడ మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, తన్నీరు కృష్ణార్జున్‌రావు, మెరుగు రమణ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ముగింపు వేడుకల్లో దయాకర్ రెడ్డి ఆట పాట



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండలంలోని సాయి గణేష్ నగర్ లో ఆదివారం బంజారాల తీజ్ పండుగ ముగింపు వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బంజారాలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో అజ్మీర అశోక్ నాయక్, తుమ్మలపల్లి నరేందర్ , తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బానోత్ సాయి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

- డిప్యూటీ సీఎం భట్టి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లితో కలిసి బౌద్ధ స్థూపం పరిశీలన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో సోమ వారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివా రం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నేలకొండపల్లి మండలంలోని బౌద్ధ స్థూపాన్ని, అక్కడ జరుగుతున్న పను లను పరిశీలించనున్నారు. అనంతరం మంత్రి పొంగులేటి ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు, ఆరెకోడు తండాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే తల్లంపాడు నుంచి పైనంపల్లి వరకు ఉన్న ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులకు తల్లంపాడు వద్ద శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఉదయం 11.30గంటలకు టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ సీజన్ పంటల సాగుపై అదనపు కలెక్టర్, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో, పారిశుధ్యం, అభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ సీఈవో, డీపీవో, డీ ఎల్ పీవో, ఇతర అధికా రులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలి

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి






**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ బడులకు నడచి వచ్చే విద్యార్థులకు తమ పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు కొనిస్తామని మంత్రి తెలిపారు. విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. అవసర మైన పాఠశాలల్లో ఆర్ ఓ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఆరు వందలాది కోట్ల రూపా యలు కేటాయించామని ఆయన చెప్పారు.

## కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్:** ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీ ల మూడో రోజు సందర్భంగా ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్యులు రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడు తూ కళలను ఇంత అద్భుత మైన స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడం చాలా అభినందనీయ మని అన్నారు. ఇక్కడ స్థానిక కళా పోషకులు ఇటువంటి కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని భగవంతు డు వారికి ఆయురారోగ్యాలను అందించాలని కోరారు.ఏడు సంవత్సరాలుగా ఇంతటిస్థాయి కార్యక్రమాన్ని భుజాన వేసుకుని నడిపిస్తున్న అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ సుబ్రహ్మణ్య కుమార్, అదేవిధంగా ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంస్థ లు అభినందనీయులని అభివర్ణించారు కళలకు సంబంధించిన అవసరాలు సౌకర్యాలు ఏమైనా ఉన్నా వాటన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణ లోకి తీసుకొని పరిష్కారం చేస్తామని మాటిచ్చా రు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సంవ త్సరానికి రెండు లక్షలు మంజూరు చేస్తుందని వివరించా రు భవిష్యత్తులో మరింత ప్రోత్సా హాన్ని ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని రేపు మీ కళారం గానికి సంబంధించిన జూపల్లి గారు ఖమ్మం వస్తున్నారని వారితో చర్చించిలి ఈ సమస్యల న్నిటిని పరిష్కారంలోకి తీసుకొస్తానని హామీ ఇచ్చారు ఇటువంటి కార్యక్రమా లు మన ఖమ్మం గుమ్మంలో మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు. రంగస్థల సీనియర్ కళాకా రులు నటులు వందల మంది కళాకారులకు అండగా నిలిచిన పూతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ గారికి సన్మానం నిర్వహించారు. పొంగులేటి శాలువా కప్పి, దండ వేసి మెమొంటో అంది ంచి “స్తంభాద్రి” అవార్డును ప్రదానం చేసి సన్మానించారు . కృష్ణ ప్రసాద్ గురించి వారి కళల కృషి గురించి వివరించారు. కృష్ణ ప్రసాద్ గారి లాంటి కళాకారులు ఉన్నారు కాబట్టే కళలు జీవం పోసుకుంటున్నాయని అన్నారు. ముందుగా ప్రదర్శించిన ఇంద్ర ప్రస్తావనం ప్రేక్షకులను కనువిప్పు కలిగించింది



అనంతరంఈ సభకు మోటమర్రి జగన్మోహన్రా వు అధ్యక్షత వహించగా కర్ణాటక కృష్ణ ఎండి జబ్బర్ దేవేంద్ర సదానందం తత్తర్లు పాల్గొ న్నారు. ఈ సభా కార్యక్రమంలో కర్నాటి కృష్ణ కార్పొరేటర్ కురువెళ్ల ప్రవీణ్ , దయాకర్ రెడ్డి , బొమ్మ రాజేశ్వరరావు అర్వపల్లి లక్ష్మీనారా యణ నిర్వాహకులు మోటమర్రి జగన్మోహన్రా వు అన్నా బత్తుల సుబ్రమణ్య కుమార్,కే దేవేంద్ర, అన్నా బత్తుల పుష్పరాణి, చీఫ్ పాట్రన్స్ డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత, మొగిలి శ్రీనివాసరెడ్డి, హరినాథ బాబు, యాంకర్ రవీందర్ ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ వేముల సదానంద్, కొండలరావు, ఉపేందర్, వీరబాబు, కృష్ణ ,వెంకటేష్, చరణ్, గోపాల్, సందీప్, సూర్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీడీ





**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా ఉపసంచాలకులు కస్తాల సత్యనారా యణ, వైరా లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆదివా రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షించారు, తదనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న అన్ని వసతి గృహాల విద్యార్థులకు ఉచితంగా అందించే సామాగ్రిని అందించా మని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని అన్నారు, వసతి గృహ పరిసరా లు ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించాలని అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికాలో కలిసిన గార్ల నివాసి



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** అమెరికాలో పర్యటిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి శ్రీధర్ బాబు లను గార్ల మండలం గోపాలపురానికి చెందిన బత్తుల సత్యనారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు బత్తుల సత్యనారాయణ మండలంలోని గోపాలపురంలో జన్మించి, అమెరికాలో సాఫ్ట్ వేర్ కంపెనీని నిర్వహిస్తు స్థిర పడ్డారు. తెలంగాణలో పెట్టుబడుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బేటీ అయ్యారని గార్ల లోని ఆయన బంధువులు స్నేహితులు తెలిపారు..

## రాంపురం పాకాల ఏటిని సందర్శించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఆదివారం గార్ల మండలంలోని రాంపురం పాకాల ఏటిని ఆదివారం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అంతా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ఓట్ల కోసం శంకుస్థాపన చేసి ప్రజల ఓట్లు దండుకుందామని అనుకున్నారని కానీ ప్రజలు మంచి గుణపాఠం చెప్పారని ఈ ప్రాంతం కోసం ప్రజలకు పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి సంబందిత మంత్రులతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, జిల్లా సహాయ కార్యదర్శి బి. అజయ్ సారధి, సిపిఐ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి జంపాల వెంకన్న,పోతుల నరసింహారావు,రాగం రమేష్, దుపాటి జనార్ధన్,మాగం లోకేష్, బిక్షమయ్య,లావుడ్య భీముడు,గుగులోత్ వెంకటేష్,సింగు రమేష్,నాగరాజు, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై సస్పెన్షన్ వేటు

- ప్రధానోపాధ్యాయునికి సోకాజ్ నోటీస్ జారీ
- కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతి సంఘటనపై బాధ్యులపై చర్యలకు ఉపక్రమించిన భద్రాచలం ఐటిడిపిఓ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న కుంజా దీపక్ రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి పాఠకులకు తెలిసినదే. దుమ్ముగూడెం మండలం బండారు గూడెం గ్రామానికి చెందిన, కుంజ దీపక్ కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడని, రెండు రోజులు పాఠశాలకు సెలవులు ఉన్నందున స్నేహితులతో కలిసి తన స్వగ్రామానికి ఆటోలో బయలుదేరుతుండగా ఏటపాక మండలం తునికి చెరువు దగ్గర కారు ఢీకొనడంతో. కుంజ దీపక్ అనే విద్యార్థి అక్కడికక్కడే మరణించాడని ఐటిడిఏ పిఓ రాహుల్ తెలిపారు. విధి నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు వార్డెన్ లు అలసత్వం వహించారని ఆటో ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటనకు వీరిని బాధ్యులు చేస్తూ శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహా రావుకి సో కాజ్ నోటీస్ జారీ చేయమని ఆశ్రమ పాఠశాల వార్డెన్ హరికృష్ణపై సస్పెన్షన్ వేటు వేయమని డిడి మన్నెమ్మను పిఓ ఆదేశించగా ఈ మేరకు కొత్తపల్లి ఆశ్రమం పాఠశాల వార్డెన్ పై సస్పెన్షన్ వేటు వేసినట్లు ప్రధానోపాధ్యాయులకు సో కాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.

## కుంజ దీపక్ కుటుంబానికి అండగా ఉంటాం

### భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు హామీ

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** రోడ్డు ప్రమాదంలో మరణించిన కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి కుంజా దీపక్ కుటుంబానికి అండగా ఉంటామని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. హామీ ఇచ్చారు. మృతుని స్వగ్రామమైన దుమ్ముగూడెం మండలం పాత బండారుగూడెం గ్రామాన్ని ఆదివారం సందర్శించిన ఆయన కుంజా దీపక్ ఇంటికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాద రూపంలో దీపక్ మృతి చెందడం దురదృష్టకరం బాధాకరమని దీపక్ లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. మా కుమారుడు బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించి మా బ్రతుకులకు అండగా ఉంటాడని అనుకున్నామని మా కుమారుడు రోడ్డు ప్రమాద రూపంలో ఇలా తిరిగిరాని లోకానికి వెళ్లి కడుపు కోత మిగిల్చాడని బోరున విలపించారు. వారి అర్ధనాథాలతో చలించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మృతదేహం వద్ద నుండి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శితో మాట్లాడిన ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇప్పించడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. తమ పాఠశాలలో చదివి రోడ్డు ప్రమాద రూపంలో. మృతి చెందిన కుంజా దినేష్ కుటుంబానికి ఆసరాగా నిలిచిన కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ సందర్భంగా ఆ కుటుంబానికి హామీ



ఇవ్వడంతో పాటు అందులో భాగంగా తక్షణ అవసరాల నిమిత్తం 20వేల రూపాయలు నగదుని ఎమ్మెల్యే చేతుల మీదుగా దినేష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ముర్రం వీరభద్రం కొత్తపల్లి ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూనెం నరసింహారావు పిడి. హరికృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు, చెన్నారావు, వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యదర్శి కామ్రేడ్ గుగులోత్ సక్రు ఆధ్వర్యం ముఖ్య నిర్మాణ సారధిగా అంజనాపురం పెద్ద కిష్టాపురం గ్రామాల క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆదివారం సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆవునూరి మధు ఆవిష్కరించారు, అనంతరం సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండారు ఐలయ్య జండావిష్కరణ చేశారు అనంతరం పార్టీ గార్ల మండల కార్యదర్శి గుగులోత్ సక్రు అధ్యక్షతన జరిగిన సభలో విగ్రహావిష్కరణ కర్త కామ్రేడ్ ఆవునూరి మధు మాట్లాడుతూ, మన్యం వీరుడు కామ్రేడ్ అల్లూరి సీతారామరాజు ఆనాడు బ్రిటీష్



పాలకుల అరాచకత్వానికి,అణచివేతకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలను ఏకం చేసి వారిని చైతన్యపరిచి సాయుధ పోరాటం చేసి స్వాతంత్ర్యం కోసం పోరాడి అమరుడైనారని, అలాంటి వీరుల శిలా విగ్రహాన్ని,సుందరమైన స్టేజీపై నిర్మాణం గావించి,అతని ఆశయ సాధనకు,ఆయన బాటలోనే మేమూ అంటూ ఇక్కడి స్థానిక ప్రజలు ఏకమై విగ్రహ నిర్మాణం చేసుకోవటం ఆనందించదగ్గ విషయమని,స్థానిక ప్రజలను,సారధ్యం వహించిన కామ్రేడ్ సక్రును ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ సభలో పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి సిహెచ్ .గణేష్,జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య,పార్టీ జిల్లా నాయకులు, హెచ్.లింగన్న,ఎం.మాన్య,ఐతం శ్రీను,బానోత్ మంగిలాల్,దొడ్డి కొమరయ్య సినీ దర్శకులు సేనాపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తేజావత్ చిలకబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బానోత్ భీముడు నాయక్, బి ఎస్ పి పార్టీ నాయకులు అజ్మీరా వెంకన్న,స్థానిక గ్రామ నాయకులు బాణోత్ రాజు,గుగులోత్ సాయి,బాణోత్ హేమ్లా,వాంకుడోత్ రాంచంద్,నూనావత్ లింగా,గుగులోత్ రవి,గంగావత్ సుధాకర్,గంగావత్ మంగిలాల్,బాదావత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

## మధిర సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు చీరల పంపిణీ



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణానికి చెందిన దాచేపల్లి రాము నాగమణి ల కుమారుడు కోడలు దాచేపల్లి హేమంత్ మణికంఠ, చంద్రకళ ల (సౌత్ ఆఫ్రికా) పెళ్లిరోజు సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు మువ్వా రామకృష్ణ, మహంకాళి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి కుటుంబంలో జరిగే వివిధ కార్యక్రమాలకు సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ, చీరల పంపిణీ ,అన్నదాన కార్యక్రమాలు, బుక్స్, పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ అనేక కార్యక్రమాలు చేస్తూ అందరి అభిమానం పొందిందన్నారు. మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు పేదలకు పలు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని ముందు కాలంలో పేదలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి ముత్యాలు, ఇరుకులళ్లలక్ష్మీ నరసింహారావు,కోమటిడి శ్రీనివాసరావు, మువ్వా రామకృష్ణ,చల్లా సత్యనారాయణ, షేక్ జహంగీర్,నంబూరు మురళీ కృష్ణ, కోన సుబ్బారావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, మహంకాళి శ్రీనివాసరావు, దొడ్డ శ్రీనివాసరావు, యర్ర లక్ష్మణరావు, వేముల నవీన్ కుమార్, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్) తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట రామాలయం అర్చకులు యాదగిరి స్వామి కి అర్చన వైభవ రత్న అవార్డుతో సన్మానం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని సీతంపేట గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకుడు తిరునగిరి యాదగిరి స్వామి అర్చన వైభవ రత్న అవార్డు అందుకున్నాడు. సికింద్రాబాద్, హరిహర కళాభవన్ లో లలిత కళా సమాక్య ( సేవ సామాజిక సాంస్కృతిక సంస్థ ) రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం సభ్యులు అర్చక వైభవ రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. సీతంపేట శ్రీ సీతారామచంద్రస్వామికి చేసిన సేవలో గాను, అర్చన వైభవ రత్న అవార్డు వచ్చినట్లు శ్రీ తిరునగిరి యాదగిరి స్వామి తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.